క్లుప్తంగా

కూనంనేనిని కలిసిన ఏఐఎస్ఎఫ్ నేత



సాంబశివరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శివ

తుర్కయంజాల్: సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివకుమార్‌గౌడ్ బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడాలని కూనంనేని సూచించినట్లు తెలిపారు.

ఇబ్రహీంపట్నం సీఐపై చర్యలు తీసుకోండి



డీసీపీ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

ఇబ్రహీంపట్నం: సీపీఐ నాయకుడు కృష్ణను విచక్షణా రహితంగా కొట్టిన ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డిపై చర్యలు తీసుకోవాలని మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్‌కు ఆ పార్టీ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పోస్టల్ బ్యాలెట్ బ్యాక్స్‌లను తెరిచారనే సమాచారంతో ఘటనాస్థలికి వెళ్లిన కృష్ణను గోవిందరెడ్డి విచక్షణ రహితంగా కొట్టారని తెలిపారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులే ఇలా ప్రవర్తించడం దుర్మార్గమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, నియోజకవర్గ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి, నాయకులు దత్తునాయక్, కృష్ణ ఉన్నారు.

గ్యారంటీలతో అందరికీ మేలు

ఏఐసీసీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి



కోదండరెడ్డిని సన్మానిస్తున్న రమేశ్

యాచారం: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడాన్ని ప్రజలు హర్షిస్తున్నారని కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు ముదిరెడ్డి కోదండరెడ్డి తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో పేదలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. బుధవారం పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు కోదండరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాలతోనే పేదలు ఆర్థిక ప్రగతి సాధిస్తారని చెప్పారు. బీఆర్ఎస్ సర్కార్‌లో ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని విమర్శించారు. అందుకే ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపర్తి సర్పంచ్ దూస రమేశ్ పాల్గొన్నారు.

ఏసీపీ, సీఐలకు 'జాగృతి' సత్కారం

హస్తినాపురం: అసెంబ్లీ ఎన్నికల్లో వనస్థలిపురం సబ్ డివిజన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు వనస్థలిపురం ఏసీపీ భీంరెడ్డి, సీఐ జలేంధర్‌రెడ్డిని జాగృతి అభ్యుదయ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. జాగృతి చైర్మన్ భావన శ్రీనివాస్, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి



సుధీర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న చిరంజీవి, కాలనీవాసులు

నాగోలు: ఎల్‌బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం నాగోలు డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి ఆధ్వర్యంలో డివిజన్‌లో వివిధ కాలనీలకు చెందిన వారు సుధీర్‌రెడ్డి మరో సారి ఎమ్మెల్యే గెలిచిన సందర్భంగా సుధీర్‌రెడ్డి కలిసి అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు దేప మధుసూదన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రవీంద్రర్‌రెడ్డి, శ్యామ్ సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు అంబేడ్కర్

స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడిన యోధుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్. ఆయన గొప్ప సంఘసంస్కర్త. అణగారినవర్గాల అభ్యున్నతిని ఆకాంక్షించారు. కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. కులనిర్మూలన కోసం అనేక రచనలు చేశారు. దేశంలో మౌలిక మార్పుల కోసం జీవితాంతం పోరాడారు. 1891 ఏప్రిల్ 14వ తేదీన భీమ్ బాయి, రాంజీ దంపతులకు అంబేడ్కర్ జన్మించారు. 1956 డిసెంబర్ 6న మరణించారు. ఆయన వర్ధంతి దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. అందులోభాగంగా జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో బుధవారం అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



ఇబ్రహీంపట్నం: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి, కాంగ్రెస్ నాయకులు



ఆమనగల్లులో అంబేడ్కర్‌కు నివాళులు



చీపునుంతలలో..



యాచారంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ కొప్పు సుకన్య తదితరులు



కడ్తాల్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కొంగరకలాన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలు జల్లుతున్న బీఎస్పీ నాయకులు



మంచాలలో అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



తుర్కయంజాల్‌లో నివాళులర్పిస్తున్న కౌన్సిల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య తదితరులు

అభివృద్ధే గెలిపించింది

పహాడీషరీఫ్: మహేశ్వరం ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన పట్లోళ్ల సబితారెడ్డికి జల్‌పల్లి మున్సిపాలిటీ యువజన విభాగం కార్యనిర్వాహక అధ్యక్షుడు యంజాల అర్జున్ బుధవారం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆమె నివాసానికి వెళ్లి పూలబొకే అందజేశారు. గడిచిన ఐదేళ్ల కాలంలో మంత్రిగా ఉండి ఆమె చేసిన అభివృద్ధి పనులే బంపర్ మెజార్టీతో గెలిపించాయని ఆయన పేర్కొన్నారు.

సబితారెడ్డికి పలువురి శుభాకాంక్షలు

మీర్‌పేట: ఎల్లప్పుడూ ప్రజా సేవలోనే ఉండే మాజీ మంత్రి సబితారెడ్డి ఐదోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించడం అభినందనీయమని వాసవి మాత దేవస్థానం చైర్మన్ తెరేటిపల్లి శ్రీనివాస్‌గుప్తా, కమిటీ ప్రతినిధులు అన్నారు. ఈమేరకు బుధవావారం సబితారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాణసంచా కాల్చి, మిఠాయిలు పంపిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు పచ్చిపులుసు శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి సురేష్‌గుప్తా, కోశాధికారి గాదె వెంకటేశ్వర్లు గుప్తా, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మంఖాల్ మహిళలు

తుక్కుగూడ: మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డికి మహిళలు అభినందనలు తెలిపారు. బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి శ్రీలత ఆధ్వర్యంలో మంఖాల్ గ్రామానికి చెందిన మహిళలు నగరంలోని సబితారెడ్డికి నివాసానికి వ వెళ్లారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సన్మానించారు.

సబితారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

కందుకూరు: మహేశ్వరం ఎమ్మెల్యేగా గెలుపొందిన సబితారెడ్డిని మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు బుధవారం కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, మాజీ చైర్మన్ ఆర్.ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ పి.ఆనంద్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జి.లక్ష్మీనర్సింహారెడ్డి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.కార్తీక్, నాయకులు ఎస్.గోపాల్‌రెడ్డి, కె.సదానంద్‌గౌడ్, ఎస్.దర్శన్‌రెడ్డి, బి.దీక్షిత్‌రెడ్డి, కె.ప్రశాంత్‌చారి, ఎ.గణేష్, జి.రామకృష్ణ, శ్యాంబాబు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు. మండల పరిధిలోని అగర్‌మియాగూడకు చెందిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వి.రేవంత్‌రెడ్డి, సర్పంచ్ ఈ.భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎమ్మెల్యే సబితారెడ్డికి బుధవారం శుభాకాంక్షలు తెలిపారు.

రోజూ అమావాస్యే!



ఇబ్రహీంపట్నం ప్రధాన రహదారిపై వెలుగని సెంట్రల్ లైట్లు

చీకట్లోనే రాకపోకలు
- నిర్వహణ అస్తవ్యస్తం
- పట్టించుకోని అధికారులు

ఇబ్రహీంపట్నం: పట్నానికి కొత్త వెలుగులు తేవాలని అధికారులు సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. అయితే నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. దీంతో ఇబ్రహీంపట్నం ప్రధాన రోడ్డులో సెంట్రల్ లైట్లు పలుచోట్ల వెలుగకపోవడంతో పాదచారులు, వాహనదారులు చీకట్లోనే ప్రయాణాలు సాగిస్తూ అవస్థ పడుతున్నారు. ఇబ్రహీంపట్నంలోని మంగల్‌పల్లి నుంచి చర్లపటేల్‌గూడ క్రాస్ రోడ్డు వరకు పలుచోట్ల సెంట్రల్ లైట్లు వెలుగడం లేదు. ఈ రహదారిపై వాహనదారులు నిత్యం రాకపోకలు సాగిస్తూ ఉంటారు. చలికాలం కావడంతో తొందరగా చీకటి పడుతోంది. వీధిలైట్లు వెలుగకపోవడంతో గమ్యస్థానాలకు చేరే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రోడ్లులో పలు చోట్ల మలుపులు ఉండటంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు రోడ్డు దాటేటప్పుడు.. దారి సరిగా కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ ఎదుట ఏర్పాటు చేసిన సెంట్రల్ లైట్లు కొద్దిరోజులుగా వెలుగడం లేదు. మసక చీకట్లో ఇబ్బందులు పడుతున్నా.. అధికారులు, మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

నేడు బీఆర్ఎస్ విజయోత్సవ ర్యాలీ

మహేశ్వరం: మహేశ్వరం ఎమ్మెల్యేగా పట్లోళ్ల సబితారెడ్డి గెలుపొందిన సందర్భంగా గురువారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభించే ఈ ర్యాలీ శివగంగ రాజరాజేశ్వర ఆలయం నుంచి పోతర్ల బాబయ్య ఫంక్షన్ హాలు వరకు ఉంటుందని వివరించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సబితారెడ్డి హాజరవుతున్నారన్నారని చెప్పారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై ర్యాలీ విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పాతనేరస్తుడిపై రౌడీషీట్

హస్తినాపురం: నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్న ఓ పాతనేరస్తుడిపై వనస్థలిపురం పోలీసులు రౌడీషీట్ తెరిచారు. సీఐ జలేంధర్‌రెడ్డి కథనం ప్రకారం.. వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని శారదానగర్‌కు చెందిన పోతనబోయిన మంజునాథ్ (26)పై వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌తో పాటు నగరంలోని ఇతర పోలీస్‌స్టేషన్ల పరిధిలో బెదిరింపులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినందుకు 7 కేసులు నమోదయ్యాయి. జైలు జీవితం గడిపినా కూడా అతనిలో మార్పు రాకపోగా, తిరిగి కొంతమందిని బెదిరించి డబ్బులు, ఇతర విలువైన వస్తువులు తీసుకెళ్తున్నాడు. ఇదే విధంగా ఈ నెల 2న పీల ఈశ్వర్‌గణేశ్ అనే విద్యార్థిని బెదిరించి పారిపోయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన వనస్థలిపురం పోలీసులు.. మంజునాథ్ నేర చరిత్రపై ఏసీపీ భీంరెడ్డికి నివేదిక పంపారు. ఏసీపీ ఆదేశాల మేరకు నిందితుడిపై రౌడీషీట్ తెరిచారు. కాగా, పరారీలో ఉన్న మంజునాథ్ కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నామని సీఐ తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం

- తహసీల్దార్ జయకృష్ణ
- దివ్యాంగులకు క్రీడా పోటీలు



క్రీడా పోటీల్లో పాల్గొన్న దివ్యాంగులు

హుడాకాంప్లెక్స్: వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని సరూర్‌నగర్ తహసీల్దార్ జయకృష్ణ అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సరూర్‌నగర్‌లోని రంగారెడ్డి జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. శారీరక, మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడతాయని, వికలాంగులకు ప్రత్యేకమైన క్రీడలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. జిల్లా నోడల్ అధికారి రమేశ్ మాట్లాడుతూ.. బుద్ధిమాంద్యం ఉన్న వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. 2016లో కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ప్రత్యేక చట్టం రూపొందించారని, రాష్ట్రంలో 5 లక్షల 20 వేల మంది దివ్యాంగులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అన్ని శాఖల్లో 5శాతం రిజర్వేషన్లు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సకలాంగులకు దీటుగా వికలాంగులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. పునరావాస కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

కంపు కొడుతున్న సర్వీస్ రోడ్డు

తుక్కుగూడ: మున్సిపల్ పరిధిలోని రావిర్యాల నుంచి తుక్కుగూడ వరకు వెళ్లే ఔటర్ రింగు సర్వీస్ రోడ్డుకు ఇరువైపులా గత కొద్ది రోజులు నుంచి గుర్తు తెలియని వ్యక్తులు కబేళాల్లోని వ్యర్థాలను పడేస్తున్నారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వారు దుర్వాసన భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో వ్యర్థాలను పడేస్తున్నా ఔటర్ నిర్వాహకులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.



రావిర్యాల ఓఆర్ఆర్ పక్కన సంచిలో తెచ్చి పడేసిన జంతు కళేబరాల వ్యర్థాలు

కసిరెడ్డి నారాయణరెడ్డికి సన్మానం



కసిరెడ్డికి మిఠాయి తినిపిస్తున్న, శ్రీనివాస్‌గౌడ్

ఆమనగల్లు: కల్వకుర్తి ఎమ్మెల్యేగా విజయం సాధించిన కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆమనగల్లు, కడ్తాల్ మండలాల నాయకులు ఘనంగా సత్కరించారు. బుధవారం హైదరాబాద్‌లో కసిరెడ్డిని పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరి శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, ఉపాధ్యక్షుడు వెంకట రమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సురేందర్‌రెడ్డి, లక్ష్మణ్ కలిశారు. ఈ సందర్భంగా శాలువాలు, పూలమాలలతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కసిరెడ్డిని విద్యాశాఖ మంత్రిని చేయాలి

తలకొండపల్లి: కసిరెడ్డి నారాయణరెడ్డికి విద్యాశాఖ మంత్రిగా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీటీసీ యాదయ్య పార్టీ అధిష్టానాన్ని కోరారు. బుధవారం ఆయన మండల పరిధిలోని చుక్కాపూర్‌లో మాట్లాడుతూ అనేక విద్యా సంస్థలను స్థాపించి, వేలాది మంది విద్యార్థులకు విద్యనందించి ప్రయోజకులను చేశారని తెలిపారు. అందువల్ల ఆయనకు విద్యాశాఖను కట్టబెట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా గోదా బ్రహ్మోత్సవాలు

మహేశ్వరం: మండల పరిధిలోని అమీర్‌పేట్ గుట్టపైన న శ్రీపద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా అమ్మవారికి అభిషేకం, హారతి, కుంకుమార్చన, మంత్ర పుష్పం, అమ్మవార్లు, స్వామి వారికి పుష్పాలంకరణ తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బస్వ శ్రీశైలంగౌడ్, ఉప సర్పంచ్ పోతుల నర్సింగ్, ఎంపీటీసీ పెంటల కుమారి రాయప్ప, శ్రీ పద్మావతి గోదా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆవుల రమేశ్, ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్, కోశాధికారి కడల భాస్కర్, ఉపాధ్యక్షులు కమ్మరి బుచ్చిబాబు చారి, నీరటి జగదీశ్ ముదిరాజ్, పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల పెద్ద నర్సింహ, అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు బస్వ పాపయ్య గౌడ్, ఆలయ పూజారి తొండుపల్లి ప్రేమ్ శర్మ పలువురు భక్తులు పాల్గొన్నారు.

భక్తిభావం అలవర్చుకోవాలి..

ప్రతిఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవాలని త్రిదండి చినజీయర్ స్వామి అన్నారు. అమీర్‌పేట్‌లోని పద్మావతి గోదా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతిఒక్కరూ గుడిని, బడిని కాపాడుకోవాలన్నారు. ప్రాచీన ఆలయాలకు పూర్వవైభవం తీసుకురావాలని సూచించారు.

హరిత శోభితం..'రోమా-2'



పచ్చని చెట్ల మధ్య రోమా-2 కాలనీ



కాలనీలో ఏర్పాటు చేసిన వాటర్ హార్వెస్టింగ్

ఆహ్లాదభరితంగా కాలనీ అందాలు
- సమష్టి కృషితో సత్ఫలితాలు
- మొక్కల పెంపకంలో ప్రత్యేక శ్రద్ధచూపుతున్న కాలనీవాసులు

బడంగ్‌పేట: కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్‌లోని రోమా-2 కాలనీకి పచ్చదనంతో కట్టిపడేస్తుంది. కాలనీవాసుల ప్రత్యేక శ్రద్ధ, సమష్టి కృషితో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. 2008లో బడంగ్‌పేటలోని రోమా-2 కాలనీని ఏర్పరిచారు. గతంలో నీటి కోసం ఇబ్బంది పడిన కాలనీవాసులు కాలనీవాసులంతా కలసి సంక్షేమ సంఘం ఏర్పాటు చేసుకుని ఇంటింటికి బోరు వేయించుకున్నారు. గృహ అవసరాలకు వాడిన నీటిని వృథా చేయకుండా ఇంకుడు గుంతాలు ఏర్పాటు చేసుకున్నారు. వర్షాలు కురువాలంటే వనం ఉండాలని అనుకుని ప్రతీ ఇంటి ఆవ రణలో మొక్కలు నాటి పెంచి పెద్ద చేశారు. అవి ఇప్పుడు ఏపుగా పెరిగి చక్కని గాలిని, నీడను, పండ్లను అందిస్తున్నాయి. 53 కుటుంబాలున్న ఈ కా లనీ ఆహ్లాదకర వాతావరణం పలు కాలనీలకు ఆదర్శంగా నిలుస్తోంది. స్థానిక కార్పొరేటర్ ఇనుప బెంచీలు ఏర్పాటు చేయడంతో చెట్లకింద సేద తీరుతున్నారు. ఈ కాలనీ నిత్యం సీసీ కెమెరాల నిఘా నీడలో ఉంటున్నాయి.

'భగీరథ' నీరు వస్తుంది



మేము వచ్చిన కొత్తలో నీళ్లకు ఇబ్బందులు పడేవారం. ఇంకుడుగుంత ఏర్పాటు చేసుకున్నాం. అప్పటినుంచి నీటి ఇబ్బందులు తొలిగాయి. ఇప్పుడు మిషన్ భగీరథ వాటర్ వస్తున్నాయి. ప్రతీ ఇంటి ఎదుట పండ్ల మొక్కలతో పాటు నీడనిచ్చే మొక్కలు పెంచాం. కార్పొరేటర్ సైతం కాలనీ అభివృద్ధికి సహకరిస్తున్నారు.

– డానియల్, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్